షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 21 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## 2028లోపు మళ్లీ కర్ణాటకకు ముఖ్యమంత్రిని అవుతా

- కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి
- ప్రస్తుతం కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలవల్ల ప్రభుత్వం పతనమవుతది
- ప్రజలు కోరుకుంటే తాను ముఖ్యమంత్రిని అవుతా
- వారు తనకు మరో అవకాశం ఇస్తారని నమ్ముతున్నా
- గతంలో కర్ణాటక సీఎంగా తాను చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు

# గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందే



- మీరెక్కడున్నా హైదరాబాద్‌ను, తెలంగాణను ప్రమోట్ చేయండ
- గచ్చిబౌలి ఐఎస్ బీలో నాయకత్వ సదస్సు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- నాయకులకు తెగువ, త్యాగం అనే రెండు లక్షణాలు ఉండాలని వెల్లడి
- జీవితంలో రిస్క్ లేనిదే - మంచి విజయాలు సాధించలేం
- మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి
- సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలి
- ఐఎస్‌బీలో ఉన్నవారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు

హైదరాబాద్

త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంచి లీడర్ అవ్వాలంటే త్యాగం చేసే గుణం, ధైర్యంతో ముందుకెళ్లే తత్వం ఉండాలని తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నాయకత్వ శిఖరాగ్ర సదస్సు - 2024లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఐఎస్‌బీలోని విద్యార్థులు నాయకత్వ లక్షణాలు మెరుగుపరుచుకునేందుకు ఏడాదికోసారి ప్రముఖులు, వక్తలతో యాజమాన్యం సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలతో - మిగతా3లో

## ఆస్తి కోసం స్వంత అన్న సాయిలు ను తల్వార్ తో నరికి చంపిన తమ్ముడు చందు

షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 20



ఆస్తి కోసం స్వంత అన్నను తన తమ్ముడు తల్వార్ తో నరికి చంపిన ఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండల ఓబులాపూర్ గ్రామంలో ఆదివారం రోజున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓబులపూర్ గ్రామానికి చెందిన పల్లపు సాయిలు (34) పల్లపు చందు లు (32) ఇద్దరు అన్నదమ్ములు వారికి ఇంటి వద్ద ఉన్న భూమి విషయంలో తరచుగా గొడవలు జరిగి కొట్టుకున్నారు వీరిపై మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదయ్యాయి. ఇదంతా మనసులో పెట్టుకున్న తమ్ముడు పల్లపు చందు తన అన్నను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని ఆదివారం రోజున పొలం పనుల నిమిత్తం వెళ్లిన తన అన్న పల్లపు సాయిలు ను తమ్ముడు చందు తను తెచ్చుకున్న తల్వార్ తో మెడపై నరకగా మొండెం తల వేరై అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న ఎస్సై కిరణ్ కుమార్ మెట్ పల్లి డీఎస్పీ ఉమ మహేశ్వర్ శర్మ సిఐ నిరంజన్ రెడ్డి కి తెలపగా హుటాహుటిన వారు సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలను తెలుసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ దవాఖాన కు తరలించినట్లు తెలిపారు. కాగా నిందితుడు పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకొని తదుపరి చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఏదేమైనప్పటికీ స్వంత అన్నను ఆస్తి కోసం తమ్ముడు అతి కిరాతకంగా చంపడంతో మండలం అంతా ఒక్క సారిగా ఉలిక్కిపడింది.



## కోరుట్ల మున్సిపల్ 9,10,11 వార్డుల్లో అడుగు అడుగు కు గుంతలు వాన కురిస్తే అంతా బురద మయం



షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 20



జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 9 10 11 వార్డులోని నివాసితులు కలిసి తమ తమ వార్డుల్లో గల రోడ్ల దుస్థితి కై నిరసన తెలిపారు గత 15 సంవత్సరాల నుండి ప్రమాదకరమైన గుంతలతో భయానక పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని పిల్లలు గర్భిణీ స్త్రీలు సీనియర్ సిటిజన్ లు కొన్ని చోట్ల కనీసం కాలి నడకన వెళ్లే పరిస్థితి లేదని ద్విచక్ర వాహనాలు కార్లకు రవాణా సౌకర్యం కూడా చాలా దారుణంగా ఉందని గాయత్రి బ్యాంకు నుండి ప్రకాశం రోడ్ రైల్వే స్టేషన్ వరకు ఉన్న రోడ్డు పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని రోడ్డు వల్ల కొన్నిచోట్ల ప్రజలు క్రింద పడి గాయాల పాలు అవడం హాస్పిటల్ లో చేరి ఆర్థికంగా శారీరకంగా నష్టాల పాలవుతున్నారు అదే విధంగా వర్షాకాలంలో మద్దుల చెరువు నుండి వచ్చే నీరు వల్ల 9,10,11 వార్డుల్లో ప్రతి ఒక్క ఇంట్లో నీరు చేరడం జరుగుతుందని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయిన పట్టించు కోవడం లేదని విసిగి వేసారి రోడ్డు కాలనీల నివాసితులు మీద కు చేరి నిరసన తెలియజేశారు ఇక నైనా రాజకీయ నాయకులు అధికారులు గమనించి వార్డుల్లో రోడ్ల పరిస్థితి దృష్టిలో పెట్టుకొని కొత్త రోడ్లు నిర్మాణం చేసి మద్దుల చెరువు నుండి వచ్చే నీటి ప్రవాహం జనావాసాలు లోకి రాకుండా చెరువు నుంచి వచ్చే నీటి సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తొమ్మిది పది పదకొండు వార్డు ల నివాసితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## 99 మంది అభ్యర్థులతో బీజేపీ జాబితా

- బరిలో పలువురు ప్రముఖులు
- మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నెల 22న నోటిఫికేషన్
- తొలి జాబితా ప్రకటించిన బీజేపీ హైకమాండ్
- త్వరలోనే బీజేపీ తన తదుపరి జాబితా విడుదల


# దశ దిశ తిరగబోతుందా?

- వచ్చే సారి సీఎం కేసీఆర్?
- రాసి పెట్టుకోండి,
- 2028లో తెలంగాణ ముఖ్యమంత్రి ఆయనే.. ప్రముఖ జ్యోతిష్యుడు
- త్వరలో శుభ గడియలు ప్రారంభం కానున్నాయట
- కేసీఆర్‌కు ప్రస్తుతం రాహు కాలం కొనసాగుతోందంట
- త్వరలోనే ఆయనకు కాలం కలిసి వస్తుంది..
- పరిస్థితులు కలిసి వచ్చి కేసీఆర్‌కు రాజయోగం కలగనుందని ప్రముఖ జ్యోతిష్యుడు వెల్లడి



హైదరాబాద్

పదేళ్ల అధికారానికి దూరమై, లోక్ సభ ఎన్నికల్లో సున్నా స్థానాలకు పరిమితమై, పార్టీ నుంచి జారిపోతున్న నేతలను కాపాడుకోలేక, పార్టీలో గ్రూపు రాజకీయాలను అదుపు చేయలేక సతమతమవుతోంది ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు గెలుచుకున్న బీఆర్ఎస్ ఆ తరువాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికలయ్యాక మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బాత్‌రూంలో జారి పడటం, ఆయన తుంటి ఎముక విరిగి 3 నెలలకుపైగా విశ్రాంతి - మిగతా3లో




## పొంచి ఉన్న తుఫాను ముప్పు

- తెలంగాణలో కొనసాగనున్న వానలు..!
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం
- రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

హైదరాబాద్

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. దాని ప్రభావంతో రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 22 నాటికి పశ్చిమ-వాయువ్య - మిగతా3లో



## పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘోర ప్రమాదం..

- పర్ కోచ్ బస్సు, టెంపో ఢీకొన్న ఘటనలో 12 మంది మృతి
- మృతుల్లో ఐదుగురు చిన్నారులు, ముగ్గురు బాలికలు, ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు
- ప్రమాదానికి గల కారణాలపై పోలీసుల ఆరా

# గత పదేండ్ల పాలనలో
# గుట్టలకు రియల్ భూములకు రైతు బంధు

బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని రైతు బంధు పేరుతో లూటీ చేసింద్రు

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 20:** గత పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వ హాయంలో చిన్న సన్న కారు రైతులకు అందవలసిన పంట పెట్టుబడిని వారి హాయంలో ఎమ్మెల్యేలు మంత్రులు కార్పొరేషన్ చైర్మన్ లు జడ్పీ చైర్మన్ లు ఎంపీపీలు జడ్పిటిసిలు కొండలకు గుట్టలకు ఒక్కొక్కరు బీడు పడ్డ వందల ఎకరాల భూములకు రియల్ ఎస్టేట్ భూములకు లక్షల రూపాయలు తీసుకొని సొమ్ము చేసుకొని పదేండ్లు రాష్ట్రాన్ని రైతు బంధు పేరుతో దోచుకొని లూటీ చేసి ఇవాళ ధర్నాలు నిరసనలు చేయడం సిగ్గుచేటు గా ఉందని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు ఎన్నికల ముందు బూటకపు మాటలతో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి పది సంవత్సరాలైనా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసి వాయిదాల మాఫీ చేసి వడ్డీలకు వడ్డీలు కట్టి రైతుల నడ్డి విరిసిన విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఆరోపణలు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజమైన పంట వేసిన రైతుకే సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కోసం జాప్యం జరుగుతుందని సూచించారు. రైతుబంధు పేరుతో బురద జల్లి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తే అది సాధ్యం కాదు నిజమైన రైతులకు రైతు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం కొత్తగా రూపొందిస్తుందని కోరారు.గత 10 ఏండ్లు అకాల వర్షాలకు పంట నష్టపోతే పంటల బీమా ఒక్క రూపాయి కూడా రైతులకు ఇవ్వని దుర్మార్గులు బిఆర్ఎస్ నాయకులు అధికారం పోయిందని ప్రతిపక్ష పార్టీ నేతల మని సోయి లేకుండా మాట్లాడుతూ రైతులకు వచ్చే రాయితీల ను అన్ని రద్దుచేసి పదేళ్లపాటు రైతుల గురించి మాట్లాడడం సరికాదని విమర్శలు చేశారు.అసలు బిఆర్ఎస్ పార్టీ రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆరోపించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ ఖరీఫ్ నుంచే రైతులు సాగుచేసిన సన్న రకం ధాన్యం కు 500 బోనస్ అమలు చేస్తుందని తెలిపారు.రైతులకు రైతు బంధు పేరు చెప్పి రైతులకు వచ్చే రాయితీలను అన్ని రద్దు చేసి అన్ని రోగాలకు జిందాలిస్మాత్ మాదిరిగా రైతులను ఇబ్బందులు పెట్టి నేటికీ సోయి ధ్యాస లేకుండా ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని విచిత్రమైన కలలు కంటున్నారని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జెసిపి రాములు సాగర్ రాములు యాదవ్ పాల్గొన్నారు.

# అయ్యప్పను కొలవడం ద్వారా
# ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి





ఎమ్మెల్యే కేపీ వివేకానంద్..

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ లో నిర్వహించిన అయ్యప్ప స్వాముల అన్న దాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరై హరిహర సుతుడైన అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హరిహర సుతుడైన అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు చేకూరుతాయన్నారు. అనంతరం అయ్యప్ప మాల దారులకు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి ( గురుస్వామి), శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి (లాలు స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఇంద్ర కుమార్ దేవ్ ఉంగరాల స్వామి వెంకట్ రెడ్డి దీపక్ హరి యువ నాయకులు ఆనంద్ రెడ్డి మాలధారణ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

10 మంది పేకాట రాయుళ్ల పై కేసు నమోదు..



**షణ్ముఖ వెలుగు, నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 20:** పేకాట స్థావరంపై నర్సంపేట పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ సంఘటన నర్సంపేట పట్టణం సర్వాపురంలో జరిగింది. కాగా ప్రముఖ ప్రజా ప్రతినిధులు నాయకులే కావడంతో పోలీసులు నివ్వెరపోయారు. పట్టణ సీఐ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాపురంలో గల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి తన నివాసంలో భాజపా పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కోమండ్ల గోపాల్ రెడ్డి ముత్తోజీపేట మాజీ సర్పంచ్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాదిరెడ్డి సాగర్ రెడ్డి చిలువేరు శ్రీనివాస్ కొమాండ్ల కరుణాకర్ రెడ్డి పేరాల సమ్మారావు వేనుముద్దల దేవేందర్ నంద్యాల సురేష్ రెడ్డి లతో కలిసి పేకాట ఆడుతున్నారు. పక్కా సమాచారం మేరకు వెంకట్ రెడ్డి ఇంటిపై దాడిచేసి వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు.వారి వద్ద నుండి 33 వేల రూపాయల నగదు 9 సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకొని 10 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ రమణామూర్తి వివరించారు.

## శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్....








అడ్వాన్స్ టెక్నాలజీ తో సర్జరీలు మరింత సులభతరం గా మారాయి : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 20:** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్" ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.... నేటి రోజులలో అడ్వాన్స్ టెక్నాలజీ తో సర్జరీలు మరింత సులభతరంగా మారాయని చికిత్స పొందుతున్న వ్యక్తి కూడా వేగంగా రికవరీ అయ్యేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత మధుసూదన చారి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ మల్లా రెడ్డిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ జిహెచ్ఎంసీ కార్పొరేటర్లు మున్సిపల్ వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు డివిజన్ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మహిళా విభాగం నాయకురాలు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2028లోపు మళ్లీ కర్ణాటకకు ముఖ్యమంత్రిని అవుతా

భారత మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడు, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. 2028 లోపు తాను మళ్లీ కర్ణాటక ముఖ్యమంత్రి అవుతానని పేర్కొన్నారు. ప్రస్తుతం కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలవల్ల ప్రభుత్వం పతనమవుతదని ఆయన జోస్యం చెప్పారు. ప్రజలు కోరుకుంటే తాను ముఖ్యమంత్రిని అవుతానని, వారు తనకు మరో అవకాశం ఇస్తారని నమ్ముతున్నానని కుమారస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. 2028లోపు ప్రజల మద్దతుతో సీఎంగా బాధ్యతలు చేపట్టి, మరింత అద్భుతంగా పని చేస్తానని పేర్కొన్నారు. గతంలో కర్ణాటక సీఎంగా తాను చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం కొనసాగదని, ఆ పార్టీ ఎమ్మెల్యేలే సర్కారును పడగొడతారని కుమారస్వామి అన్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ప్రజలు ఎమ్మెల్యేల పట్ల ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ నేతల్లో పెరిగిపోతున్న అసంతృప్తి పార్టీకి నష్టం చేస్తుందని, త్వరలోనే ఆ విభేదాలు బయటకు వస్తాయని అన్నారు. అప్పటి వరకు తాను వేచి చూడాల్సిందేనని కుమారస్వామి వ్యాఖ్యానించారు. కాగా 2006 - 2007, 2018 మే నుంచి 2019 జూలై వరకు కుమారస్వామి రెండుసార్లు కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేశారు. రెండు పర్యాయాలు సంకీర్ణ సర్కారుకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన కేంద్ర ఉక్కుశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు అక్టోబరు 20:** రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంలో వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15,000/- రూపాయలు ఇస్తానని ఇప్పుడు వానాకాలం సీజన్ కు ఇవ్వలేమని తప్పించుకుంటున్నారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాకి త్వరలోనే రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా రైతులకు రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి దర్శనాల అంజయ్య చిప్పలపల్లి మహేంద్ర నాథ్ పూలపల్లి జనార్దన్ రెడ్డి చౌగని సత్యం గౌడ్ గూడెపు పరమేష్ ఇటికాల కుమారస్వామి మందుల కిరణ్ మద్ది సోమయ్య గూడెపు నరేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మంజునాథ జ్యూవెలరీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో నూతనంగా నిర్మించిన శ్రీ మంజునాథ జ్యూవెలరీ షాప్ ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జ్యూవెలరీ షాప్ యజమాని మడ నవీన్ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మందుల సామేలను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్ ఇటికాల చిరంజీవి బొమ్మగాని లక్ష్మయ్య నిమ్మనకోటి జోజి పాశం సత్యనారాయణ గూడెపు పాండు బాలెంల సైదులు బాలెంల విద్యాసాగర్ పూలపల్లి సోమిరెడ్డి బాలెంల సురేష్ బాలెంల జనార్ధన్
గూడెపు బాబు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## పతాంజలి ఫ్యాక్టరీ కొరకై స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని రేపాక (డి )గ్రామంలో పతాంజలి ఫ్యాక్టరీ కొరకై సర్వే నెంబర్ 165 లో ఉన్న 105 ఎకరాల స్థలాన్ని రెవిన్యూ అధికారులతో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పరిశ్రమలు నిర్మించడం వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుండే లా చేస్తానన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే తుంగతుర్తి నియోజకవర్గం వెనుకబడిందన్నారు.ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడం వలన స్థానికులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. స్థానిక ప్రజలకు ఉద్యోగాలు కల్పించడమే నా ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ మందుల సూర్య ఇటికాల చిరంజీవి గూడెపు పాండు పాశం సత్యనారాయణ నిమ్మనగోటి జోజి బాలెంల సైదులు బాలెంల సాగర్ పూల పెల్లి సోమిరెడ్డి బాలెంల సురేష్ కడారి రమేష్ గూడెపు బాబు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా డబ్బులను ఎగొట్టడం దారుణం

- నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 20:** రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా మండల కేంద్రంలోని భరత మాత కూడలి వద్ద ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు 15 వేల రైతు భరోసా సహాయాన్ని అందిస్తామని నమ్మించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక నయా పైసా ఇవ్వకుండా రైతు భరోసా సహాయాన్ని ఎగొట్టడం దుర్మార్గమని ఇప్పటికైనా రైతు భరోసా సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని యెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కాకతీయ కాలనీ ఫేజ్ 2

# ముఖ ద్వారాన్ని ప్రారంభించిన కొత్త రవి గౌడ్






**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 20:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచెర్ల రెండవ డివిజన్ కాకతీయ కాలనీ ఫేజ్ 2 అధ్యక్ష కార్యదర్శుల కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు తన సొంత నిధులతో కాలనీ ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించిన చెంగిచెర్ల మాజీ ఉప సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ అనంతరం కాలనీలో పర్యటిస్తూ కాలనీ సభ్యులు తన దృష్టికి తెచ్చిన సిసి రోడ్డు డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కొత్త రవి గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలని అధ్యక్షులు బీతోజు భాస్కర్ చారి ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌరవ అధ్యక్షులు కేదారి ఉపాధ్యక్షులు సత్యనారాయణ కోశాధికారి రామ్ చరణ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ శ్రీనివాస్ రెడ్డి మహేందర్ అజయ్ విక్రమ్ భాస్కర్ గిరిధర్ సిద్దులు రంజిత్ మహేందర్ రామ్మూర్తి విజయానంద్ కాలనీ మహిళలు అనురాధ విమల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంలేకనే....

# దళారులకు రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు

*మాన కొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్*



**షణ్ముఖ వెలుగు ఇల్లంతకుంట (మాన కొండూరు) అక్టోబరు 20:** కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చుడే తప్పా అమలు చేసేదేమీ లేదని...రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పూర్తి చేయలేదని.... అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఎకరాకు ?15000లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు రైతులకు నయాపైసా ఇవ్వలేదని మాన కొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.

శనివారం ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ రహీం ఖాన్ పేట ఇల్లంతకుంట పత్తి కుంట పెల్లి గాలి పల్లి తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులకు నమ్మకం లేకనే దళారులకు అమ్ముకుంటున్నారని రైతు బంధు ఇవ్వడం లేదు రైతు రుణమాఫీ లేదు...ఇక ధాన్యం అమ్ముకుంటే డబ్బులు కూడా ఇస్తారో లేదోనని అపనమ్మకంతో రైతులు ఉన్నారని... ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో ముందడుగు వేయడం లేదని విమర్శించారు.

మట్టి తల్లిని నమ్ముకుని చెమటోడ్చి పంట పండిస్తే ప్రభుత్వం రైతులకు అండగా నిలవక పోవడంతో చివరకు దళారులు చెప్పిన ధరకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి దాపురించిందన్నారు. అకాల వర్షాల కారణంగా ఇప్పటికే వేలాది ఎకరాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయని, రైతులు కల్లాల్లో పోసిన ధాన్యం తడిసిపోయిందని...అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఏ ఊరుకు పోయినా రైతులు మా బ్రతుకులు ఇలా అయ్యాయి సారూ...కేసీఆర్ సారు ఉన్నన్ని రోజులు మాకు ధోకా లేకుండే....ఇప్పుడు మళ్లీ మా బ్రతుకులు ఆగమవుతున్నాయని రైతులు అరిగోస పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కూడా రైతుల నుంచి ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి,డబ్బులు చెల్లించాలని రైతు రుణ మాఫీ పూర్తి చేయడంతో పాటు రైతు భరోసా ద్వారా ఎకరాకు?15000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఎంద్ర చందన్ బాలకిషన్ రాములు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హనీమూన్ పీరియడ్ అయిపోయింది

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. మరోసారి రైతులను, ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మీద పోరాటానికి మరో ధూంధాం మొదలుపెట్టే రోజులు వచ్చినాయని పేర్కొన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకొచ్చి రేవంత్ రెడ్డి హామీలు ఇప్పించిండని అన్నారు. కాంగ్రెస్ హనీమూన్ పీరియడ్ అయిపోయింది ఇక పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు.

' కేసీఆర్ బతుకమ్మ పండుగ వేళ చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు' అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయని అన్నారు.

పథకాల కాలం పోయి ఫొటోలకు ఫోజులు ఇచ్చే కాలం వచ్చిందన్నారు. ప్రజలను నమ్మించి నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఆపలేదని గుర్తుచేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతు బంధు ఇచ్చిండని తెలిపారు. ఇప్పుడు కరోనా లేదు.. కానీ వాళ్లు చెప్పిన 15వేల రైతు భరోసా ఎందుకు పడటం లేదని ప్రశ్నించారు. రైతులను ఘోరంగా మోసం చేశారని.. అందుకే రేవంత్ రెడ్డి మీద అందరం కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మోసం చేసినా కాంగ్రెస్‌ను ఊరుకుందామా.. ఉరికిద్దామా అని అడిగారు. రైతు బంధు కింద కేసీఆర్11 విడతల్లో 72 వేల కోట్ల రూపాయలు ఇచ్చాడని హరీశ్‌రావు తెలిపారు. రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డిపై పోరాటానికి రైతులు సంఘటితం కావాలని.. గట్టిగా పోరాడాలన్నారు. లేదంటే యాసంగికి కూడా రైతు భరోసా ఎగ్గొడతాడని హెచ్చరించారు.

**రైతుల పవర్ రేవంత్ రెడ్డికి అర్థం కావాలన్నారు.**

మహిళలకు నెలకు రూ.2500 ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడని.. ఇప్పుడు ప్రతి మహిళకు 25 వేలు బాకీ పడ్డాడని హరీశ్‌రావు తెలిపారు. బతుకమ్మ చీరలకు బదులు 500 ఇస్తానని ఎగొట్టాడని, 4 వేల పింఛన్ ఇస్తానని మాట తప్పాడని విమర్శించారు. పింఛన్ పెంచుతానని చెప్పి రెండు నెలలు ఎగ్గొట్టిండని అన్నారు. పింఛన్లు దగా, రైతులకు బోనస్ దగా, తులం బంగారం దగా, విద్యార్థులకు జాబ్స్ దగా, మహిళలకు రూ.2500 దగా.. అన్ని దగా అని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రెడ్డి అని, చీఫ్ మినిస్టర్ కాదు.. చీటింగ్ మ్యాన్ అని ఎద్దేవా చేశారు.

నిరుద్యోగ యువత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తుందని హరీశ్‌రావు అన్నారు. బందిపోట్లు,



కిరాతకులు, దొంగలనుకొట్టినట్లుగా నిరుద్యోగులను ఇష్టమొచ్చినట్లు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి మరీ విద్యార్థులను బతిమిలాడారని.. ఇప్పుడు ఎక్కడికి పోయాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా లైబ్రరీ వెళ్లాలని సవాలు విసిరారు. జీవో 29 రద్దు చేయాలని ఉద్యోగార్థులు అంతలా డిమాండ్ చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం రావాల్సిన అవకాశాలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యంగా ఫలాలు దక్కకూడదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతాడు కానీ.. రేవంత్ మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడని విమర్శించారు. ఆరు గ్యారంటీల బాధ్యత మాది అని చెప్పిన రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎక్కడున్నారని ప్రశ్నించారు. అధికారం వచ్చాక వాళ్లు పత్తా లేకుండా పోయారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన మానకొండూరులో బీఆర్ఎస్‌దే విజయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామగ్రామాన చర్చలు పెట్టాలని సూచించారు. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. ప్రజల తరఫున పోరాటం చేస్తామంటే వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తన మీద, కేటీఆర్ మీద బుల్డోజర్లు ఎక్కిస్తానని అంటున్నాడని.. చంపుతానని బెదిరిస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. నువ్వు చంపుతానన్న, కేసులు పెడతానన్న, అరెస్టులు చేస్తామన్నా భయపడేది లేదని స్పష్టం చేశారు. పేదలకు అన్యాయం జరిగితే దేనికైనా సిద్ధమని హెచ్చరించారు. పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేసే దాకా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. సమైక్య నాయకులు, కర్కశ కాంగ్రెస్‌తో కొట్లాడినమని.. రేవంత్ రెడ్డి ఎంత అని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి ఏనాడూ ఉద్యమం చేయలేదని.. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించలేదని విమర్శించారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయ్యాడని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని సూచించారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపడమే ప్రతిపక్షం బాధ్యత అని.. ఆ పనే కేసీఆర్, బీఆర్ఎస్ చేస్తుందని తెలిపారు. పోరాడుతాం, ప్రశ్నిస్తామని తెలిపారు. చట్టం ప్రకారం నడుచుకోవాలని పోలీసులకు సూచించారు. రేవంత్ రెడ్డి శాశ్వతం కాదని అన్నారు. అతిగా ప్రవర్తించే పోలీసులు విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. తమ పోరాటంలో ధర్మం ఉందని.. కేసీఆర్ పాలన తెచ్చే వరకు అందరం కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

## పవన్ కల్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ జనసేన నేతలు

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జనసేన నేతల మీడియా సమావేశం
మీడియాతో మాట్లాడిన నేమూరు శంకర్ గౌడ్, ఆర్.రాజలింగం
పవన్ గురించి పలు అంశాల వివరణ




తెలంగాణ జనసేన నేతలు నేడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. జనసేనాని పవన్ కల్యాణ్ కు యావత్ తెలంగాణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇన్చార్జి నేమూరు శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు ఆర్.రాజలింగం మాట్లాడారు. పవన్ కల్యాణ్ ఎప్పుడు మాట్లాడినా తెలంగాణ తనకు పునర్జన్మనిచ్చిందని చెబుతుంటారని గుర్తుచేశారు. ఏ కార్యక్రమం చేపట్టినా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేయడం పవన్ కు సెంటిమెంట్ గా మారిందని వివరించారు. ఏపీ ఎన్నికలకు ముందు వారాహి వాహనానికి సైతం కొండగట్టు హనుమాన్ దేవాలయం వద్దనే పూజలు నిర్వహించడం అందుకు నిదర్శనం అని వారు వెల్లడించారు. కొండగట్టు అంజన్న ఆలయం వద్ద భక్తుల వసతి సౌకర్యం కోసం 100 గదుల నిర్మాణం కోసం టీటీడీ నుంచి నిధులు కేటాయించడం పవన్ కృషి వల్లే సాధ్యపడిందని తెలంగాణ జనసేన నేతలు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జనసేన ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వీర మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, ప్రధాన కార్యదర్శి శిరీష పొన్నూరు, ఉపాధ్యక్షురాలు నిహారిక, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడికొండ లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి రోడ్డెక్కిన గ్రూప్-1 బాధితులు..



గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రేపటి నుంచి నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు అభ్యర్థులు చేపట్టిన ఆందోళనతో హైదరాబాద్ అశోక్‌నగర్‌లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళన చేసేందుకు రోడ్డుపైకి వచ్చిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మీడియాతో మాట్లాడేందుకు విద్యార్థులు ప్రయత్నించగా.. ప్రెస్‌మీట్‌కు అనుమతి లేదంటూ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సమయంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. శాంతియుతంగా నిరసన చేసేందుకు వచ్చిన విద్యార్థులపై పోలీసుల జులం నశించాలంటూ గ్రూప్-1 బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత కొద్దిరోజులుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ కొందరు అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. శనివారం కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాధితులతో కలిసి ఆందోళన చేయడం సంచలనం రేపింది. తాజాగా విద్యార్థులు ఇవాళ నిరసన తెలిపేందుకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు రేపటి నుంచి పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడింది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పూర్తి భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.


**ఏర్పాట్లు పూర్తి..**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకూ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలను గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 31,382 మంది అభ్యర్థులు రాయనున్నారు. ఇప్పటికే 90శాతం మంది అభ్యర్థులు తుది పరీక్షల కోసం హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. మొత్తం 563 పోస్టులకు గానూ 31,382మంది అభ్యర్థులు పోటీ పడనున్నారు. తమ అధికారిక వెబ్‌సైట్ %ఫ్ట్రజూం://షష్.ంజూంఎ.స్త్రశీజ.ఱఅ%/ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని టీఎస్?పీఎస్సీ అభ్యర్థులకు సూచించింది. పరీక్షల నిర్వహణపై ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. రోజుకో హాల్ టికెట్‌తో అభ్యర్థులు రావొద్దని చెప్పింది. తొలి రోజు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లిన హాల్ టికెట్‌నే మిగిలిన రోజులూ తమ వెంట తీసుకురావాలని స్పష్టం చేసింది. అయితే హాల్ టికెట్లను ఇప్పటికీ 10శాతం మంది డౌన్ లోడ్ చేసుకోలేదు. వీరంతా నిరసనల్లో పాల్గొంటున్నారు. పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు గ్రూప్ - 1 పరీక్షలు రద్దు కాగా.. మూడోసారీ అదే పరిస్థితి ఎదురవుతుందనే ఆందోళనలో 90శాతం మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది.

**పటిష్ఠ బందోబస్తు**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని డీజీపీ జితేందర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీలకు ప్రత్యేక బృందాలు మోహరిస్తున్నట్లు వెల్లడించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పొంచి ఉన్న తుఫాను ముప్పు..



-మొదటిపేజీ తరువాయి

దిశగా కదులుతూ బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 23వ తేదీ నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై తుఫానుగా మారుతుందని పేర్కొంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు తీరప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉందని వివరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడేందుకు అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 25 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది.

## హాజీ పూర్ లో స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 20:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని హాజీ పూర్ లో వసుధ హాస్పిటల్ కోరుట్ల ఆధ్వర్యంలో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ తాటి పాముల సింధు సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు 132 మంది స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఉచిత కార్యక్రమానికి వచ్చిన వార్డు ప్రజలు ప్రజా ప్రతినిధులు వసుధ హాస్పిటల్ యాజమాన్యాన్ని డాక్టర్ తాటి పాముల సింధు గత కొంత కాలంగా కోరుట్ల పట్టణ ప్రజలకు చేస్తున్న ఉచిత వైద్య సేవలకు గాను అభినందించారు.

## బిసి మహిళా సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల న్యాయవాది



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 20:** అక్టోబరు 18 తేదిన: హైదరాబాదులో బీసీ ముఖ్య నాయకుల సమావేశం ఎంపి ఆర్. కృష్ణయ్య నిర్వహించారు కోరుట్ల పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణ శ్రీమతి రాచకొండ రోజా (న్యాయవాది)ని వివిధ సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములై నందున బి.సి లను చైతన్య పరిచి నందుకు వివిధ బిసి ఉద్యమాల్లో పాల్గొన్నందుకు గాను బిసి మహిళా సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు బిసి మహిళా సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి రాచకొండ రోజా (న్యాయవాది) ను రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ వీరిని నియమించారు. అక్టోబరు 20 నుండి అమల్లోకి వచ్చినందున రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ బిసి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షురాలు బండ పెల్లి మల్లీశ్వరి వారిని కలిసి అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కవిత గౌడ్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 20:** నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల కవిత గౌడ్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శనిగరం మాజీ సర్పంచ్ దేగల కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ (రఘు ) సమక్షంలో పార్టీ కండువాను కప్పి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు చూసి చేరుతున్నట్లు కవిత తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్,నల్ల బెల్లి మండలం కాంగ్రెస్ నాయకులు బత్తిని మహేష్, మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ నిర్మాణానికి రాణా ప్రతాప్ రెడ్డి సహాయం



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 20 :** నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి మండలంలోని బుచ్చిరెడ్డి పల్లె హనుమాన్ దేవాలయ నిర్మాణానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తన వంతుగా అర్థిక సహాయం అందించారు.గ్రామంలో గ్రామస్థుల సహకారంతో గత సంవత్సరం హనుమాన్ దేవాలయ నిర్మాణం చేపట్టగా ఆర్థిక సమస్యతో పూర్తి దశలో నిర్మాణం జరగలేదని ఈ విషయాన్ని గ్రామస్థులు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా 14,600 విలువ గల ఇటుకలు ఆలయ నిర్మాణానికి ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. దీంతో పాటు ఆలయ చుట్టుపక్కల ప్రాంగణాన్ని కార్యకర్తలతో కలిసి తాను స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల కోటి మండలం కార్యదర్శి బొగ్గుల రవీందర్ ఈర్ల రవి యువ మోర్చా మండల అధ్యక్షులు గుగులోతు తిరుపతి ఉపాధ్యక్షులు మైభూ వెంకన్న సుమన్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం

# మట్టి కొట్టుకు పోతాయి ఆ పాపం కాంగ్రెస్ పార్టీ దే

**ఖానా పురంలో జాతీయ రహదారి పై బిఆర్ఎస్ రాస్తారోకో**





**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి అక్టోబరు 20:** రైతు భరోసా పై తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య విమర్శించారు.బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో ఖానా పురం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖానా పురంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మాట్లాడుతూ ..... అకాల వర్షాలతో పత్తి మిర్చి వరి పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడమే అని విమర్శించారు.వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతు బంధు కు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది. వానాకాలం పంట సీజన్ కు రైతు బంధు ను పూర్తిగా ఎగ్గొట్టేసింది.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. ఎద్దు ఏడ్చినా ఏవుసం రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారన్నారు. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసా లోనూ దగానే ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెసును వదిలేది లేదన్నారు.తెలంగాణలో ఆరు గ్యారెంటీ లు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. రైతు భరోసా కింద ఎకరాకు రెండు పంటలకు 15000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆరుసార్లు ప్రకటన చేసి దసరా కు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేం అని చెప్పడం తెలంగాణ రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కాస ప్రవీణ్ కుమార్ భూసబోయిన రమా అశోక్, పద్మావతి వెంకన్న గుగులోత్ సుమన్ జాటోత్ అశోక్ మాజీ ఎంపీటీసీలు షేక్ సుభాన్ బి మౌలానా బోడ పూలు నాయక్ మర్రి రామస్వామి కవిత షేక్ మస్తాన్ పిఎ సిఎస్ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్ ఎస్ కే యాకుబ్ పాషా మేకల కుమారస్వామి ఫైండ్ల యాదగిరి బంధారపు శ్రీను సొసైటీ డైరెక్టర్లు వార్డు మెంబర్లు క్లస్టర్ ఇంచార్జి లు రైతు సంఘాల అధ్యక్షులు పొప్పడి పూర్ణ చందర్ లాదినేని ఎల్లయ్య ఉప్పు రాజు దెబ్బట ఉపేందర్ ఎస్.కె నాగులు మీరా ఆబోతు అశోక్ పసునూరి వెంకన్న జలగం బాబు జాటోత్ బాలు దుగ్యాల రాజేశ్వర్ రావు,అన్నబోయిన శ్రీను పలు గ్రామాల ముఖ్య కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యంత ప్రకృతి

# సిద్ధమైన టూరిజం పార్క్ గా పాకాల

**డిపిఆర్ కై ఏజెన్సీ తో కలిసి పాకాల ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి**





**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి అక్టోబరు 20:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలంలోని పాకాల సరస్సు ప్రకృతి సిద్ధమైన అటవి ప్రాంతాన్ని దేశంలోనే అత్యున్నతమైన పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేయడానికి అంతర్జాతీయ పర్యాటక అభివృద్ధి డిపిఆర్ ఏజెన్సీ బృందం తో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితం నిర్మించిన పాకాల సరస్సు దేశంలోనే అత్యంత ప్రకృతి సిద్ధమైన సరస్సు గా ప్రసిద్ధి గాంచిందని పాకాల అటవి ప్రాంతం నేషనల్ బొటానికల్ గార్డెన్ గా ప్రసిద్ధి చెందిందన్నారు.

ఈ ప్రాంతంలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడానికి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు 180 కిలోమీటర్ల దూరంలో వరంగల్ జిల్లా కేంద్రానికి 45 కిలోమీటర్ల దూరంలో నర్సంపేట పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ఇంత ప్రకృతి సిద్ధమైన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంతో పాటు దేశ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడానికి పూర్తి ప్రకృతి సిద్ధమైన జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని అంతర్జాతీయ పర్యాటక కేంద్రాల రూపకల్పన చేయడానికి డీ పీ ఆర్ ఏజెన్సీ బృందాన్ని తీసుకొని రావడం జరిగిందని తెలిపారు.

ఇది అత్యంత తక్కువ సమయంలో పూర్తి చేయడంతో పాటు గుండం చెరువు వద్ద ఉన్న శివాలయం అభివృద్ధి గుండం సరస్సు పార్కు వ్యూ పాయింట్ జంతు ప్రదర్శనశాల వంటివి ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు ఎడ్ల జగన్ రెడ్డి వేముల సాంబయ్య గౌడ్ లక్ష్మణ్ ప్రజా ప్రతినిధులు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మిద్దాం







**అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో వక్తల పిలుపు**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 20:** సామ్రాజ్యవాద పెట్టుబడి దారి భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ సంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలని కౌన్సిల్ లో జరిగిన బహిరంగ సభలో వక్తలు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని రాయల రమేష్ నగర్ లో సిటిజన్ క్లబ్ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సంఘం అధ్యక్షులు పి వేణు అధ్యక్షతన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే గోవర్ధన్ అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి జాలన్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీష్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రముఖ కవి రచయిత యోచన పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి అనురాధ అరుణోదయ నాయకులు తారా చంద్ శ్రీ శైలం టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు మహమ్మద్ అలీ న్యూ డెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లపెల్లి ప్రణయ్ మాదిగ తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు సామ్రాతి మల్లేశం పిఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క పిడిఎస్యు నాయకులు గుర్రం అజయ్ లు ప్రసంగించారు. విప్లవ సాంస్కృతిక ఉద్యమం కొరకు పోరాడి అమరులైన అందరికీ జోహార్లు తెలిపారు. దేశంలో పెరుగుతున్న హిందూ బ్రాహ్మణీయ ఫాసిస్టు భూస్వామ్య సంస్కృతి ఎక్కువైందని దీనికి ప్రత్యామ్నాయంగా శ్రామిక వర్గ సంస్కృతి సాహిత్యం కళలు సాంస్కృతిక ఉద్యమాలు నిర్మాణం చేయడమే మన ముందున్న కర్తవ్యం అని వక్తలు అభిప్రాయపడ్డారు . గాయకులు ఆలపించిన విప్లవ గీతాలు నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి.సభకు ముందుగా నర్సంపేట బస్టాండు సెంటర్ నుండి అంగడి సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వందలాది మంది అరుణోదయ కళాకారులు గొంగడి లు వేసుకొని డప్పు వాయిద్యాలతో కోలాటాలు ఆడుతూ భారీ ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంగుల దయాకర్ రాచర్ల బాలరాజు గట్టి కృష్ణ తిరుపతి పాణి తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com